


# కరపత్రం

SINCE 2014

గురువారం జనవరి 22, 2026 | సంపుటి : 2 | సంచిక : 106 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



2 లో

## తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీ ఆవిష్కరణ

» లైఫ్ సైన్సెస్ లో గ్లోబల్ దూసుకెళ్తున్న తెలంగాణ

» 2030 లక్ష్యంగా నెక్ట్స్-జెన్ పాలసీ

» రూ.2 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యం

» టాప్--5 లైఫ్ సైన్సెస్ హబ్ గా తెలంగాణ

**ప్రపంచ ఆర్థిక వేదిక వేదికగా తెలంగాణ ప్రభుత్వం తన నెక్ట్స్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026--30ను ఆవిష్కరించింది. 2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోనే టాప్ ఐదు లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తీర్చిదిద్దడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యం.**

ఈ విధానం ద్వారా 25 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2 లక్షల కోట్లు) పెట్టుబడుల ఆకర్షణ, 5 లక్షల కొత్త ఉద్యోగాల సృష్టి, అలాగే అధునాతన థెరప్యూటిక్స్, సస్టెయినబుల్ బయో-మాన్యుఫాక్చరింగ్, ఫ్రంటియర్ ఆర్ అండ్ డీ రంగాల్లో హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి కేంద్రంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.

దావోస్‌లో పాలసీని ఆవిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణ "ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయమైన, మార్పు తీసుకువచ్చే బయోసైన్సెస్ ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తోంది" అని పేర్కొన్నారు. గ్లోబల్ భాగస్వామ్యాలు, వినూత్న ఆవిష్కరణలు, సస్టెయినబిలిటీ ద్వారా ప్రపంచ ఆరోగ్య రంగంపై ప్రభావం చూపడమే రాష్ట్ర సంకల్పమని తెలిపారు.

రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల్లోనే తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించిందని, రాబోయే ఐదేళ్లలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని చెప్పారు.



## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

### పోటీకి సై అంటున్న టీడీపీ, జనసేన, జాగృతి

- కామన్ సింబల్తో పోటీకి కవిత కసరత్తు
- పోటీకి సిద్ధమంటున్న తెలుగుదేశం పార్టీ
- బరిలోకి దిగనున్న జనసేన
- ఒంటరి పోరుకు గిరిగీసుకున్న బీజేపీ టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయా
- రాష్ట్రంలో మారనున్న రాజకీయ సమీకరణాలు

**హైదరాబాద్:**
ఈ సారి మున్సిపల్ ఎన్నికలు రసవత్త రంగా సాగనున్నాయి. చాలా కాలంగా పోటీకి దూరంగా ఉన్న ఏపీ పార్టీలు తెలంగాణలోకి దూసుకొస్తున్నాయి. వీటికి కవిత పెట్టబోయే కొత్త పార్టీ తోడవుతోంది. అప్పటి వరకు పార్టీ గుర్తు ఫైనల్ కాకుంటే ఇక్కడ పెద్దగా ప్రచారం లేని పార్టీల కామన్ సింబల్ పై తమ అనుకూలురను రంగంలోకి దించేందుకు మాజీ ఎమ్మెల్సీ కవిత సిద్ధమవుతున్నారు. ఈ మేరకు యువకులు, మహిళలకు అవకాశం కల్పిస్తామని, అవసరమైతే తాను కూడా వచ్చి ప్రచారం చేస్తానని ఆమె ప్రకటించారు. ఇదిలా ఉండగా 2018 ఎన్ని కల తర్వాత తెలంగాణలో పోటీ చేయని తెలుగుదేశం పార్టీ ఈ సారి పోటీకి రెడీ అవుతోందని తెలుస్తోంది. దీంతో పాటు ఆ పార్టీకి ఏపీలో మిత్రపక్షంగా ఉన్న జనసేన కూడా బరిలోకి దిగేందుకు రెడీ అవుతోంద ని సమాచారం. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఎన్ని కల సన్నాహక పనులను ప్రారంభించినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల అవసరాలకు అనుగుణంగా వాటిని పునర్నిర్మించే ప్రణాళికలతో, పార్టీ తెలంగాణలోని వివిధ స్థాయిలలోని తన రాజకీయ కమిటీలను రద్దు చేసింది. పొత్తుపై బీజేపీతో చర్చలు త్వరలోనే జరిగే అవకాశం ఉందని తెలంగాణకు చెందిన నాయకుడొకరు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తమ పార్టీ పొత్తులు లేకుండా మున్సిపల్ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేస్తుందని ప్రకటించడంతో అనిశ్చితి కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్లో టీడీపీ, జనసేనతో బీజేపీకి పొత్తు ఉంది. ఇక్కడ వేర్వేరుగా పోటీ చేస్తారా..? లేక టీడీపీ.. జనసేన కలిసి బరిలోకి దిగుతాయా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆగస్టు 2024లో

మిగతాద్ది 2 లో



## అందుకే గాంధీభవన్ వదిలా: జీవన్ రెడ్డి

**హైదరాబాద్ :**
BRS పార్టీ వారికి కాంగ్రెస్‌లో పెద్ద పీట వేస్తే వారి పక్కన ఎలా కూర్చుంటామని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.10 ఏళ్లు బీఆరచవతీతీచస్ పై తాము పోరాటం చేసిన నాయకులకు కాంగ్రెస్‌లో పెద్దపీట వేస్తే క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులకు ఏమని సమాధానం చెప్తామని ప్రశ్నించారు.

2 లో



## తెలంగాణ పోలీసుల చారిత్రాత్మక నిర్ణయం..

### - సీఐడీపై సజ్జనార్ ప్రశంసలు

**హైదరాబాద్:**
తెలంగాణ సీఐడీ రూపొందించిన నూతన విధానాన్ని అమలు చేస్తున్నట్లు సీపీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. నూతన విధానంలో బాధితుడు ఆసుపత్రిలో ఉన్నా అక్కడికే వెళ్లి FIR నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ కేసును డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

## మేడారం భక్తులకు గుడ్ న్యూస్

**ములుగు:**
తెలంగాణలో మేడారం జాతరకు భక్తులకు శుభవార్త. రేపటి నుండి మేడారం భక్తులకు హెలికాప్టర్ సేవలు అందుబాటులో రానున్నాయి. టూరిజం శాఖకు చెందిన జాయ్ సేవలను ములుగులో మంత్రి సీతక్క ప్రారంభించనున్నారు.వివరాల మేరకు.. తెలంగాణ టూరిజం శాఖ మేడారంలో భక్తులకు హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. తాడ్వాయి మండలం ఎలుబాక నుండి మేడారం ఏరియల్ వ్యూ వీక్షించేందుకు హెలికాప్టర్ నడపనున్న టూరిజం శాఖ తాజాగా తెలిపింది. టూరిజం శాఖకు చెందిన జాయ్ సేవలను మంత్రి సీతక్క రేపు ప్రారంభించనున్నారు. కాగా, ఒక్కరికి 5000 వేల రూపాయలు చార్జీతో ఏడు నిమిషాలు హెలికాప్టర్ లో ఏరియల్ వ్యూ వీక్షించే అవకాశం కల్పించారు.





## సింగరేణిపై వ్యాఖ్యలు.. కిషన్‌రెడ్డికి మహేష్ గౌడ్ కౌంటర్

**హైదరాబాద్:**
తెలంగాణలో రాజకీయం మరోసారి హీటెక్కింది. సింగరేణి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. కాసేపటి క్రితమే బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో కిషన్‌రెడ్డికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటరిచ్చారు.

2లో..

## సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తాం - హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్:**
సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రభుత్వ అనుమతితో హైడ్రా టేక్





2లో..

## సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది: కిషన్‌రెడ్డి

**ఢిల్లీ:**
దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్?, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు.




## తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

**హైదరాబాద్:**
తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. రాష్ట్రంలో 47 మందిని బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎస్ ఈసీ మార్గదర్శకాల మేరకు కమిషనర్లను బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు ఇచ్చింది.

## మాపై ఆరోపణలు చేసి.. ఇప్పుడు 'గ్రీన్ కో'తో చర్చలా

» గ్రీన్‌కోతో చర్చలా?.. కేటీఆర్ ప్రశ్న

» ఆరోపణలు చేసి.. మళ్లీ చర్చలేనా

» దావోస్‌లో గ్రీన్‌కో మంతనాలు

» కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిపై కేటీఆర్ ఫైర్

» గ్రీన్‌కో వెనుక కథ ఏమిటి



2 లో

**హైదరాబాద్**
పురపాలక ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పదేళ్లలో తాము ఏం చేశామో చెప్పడంతోపాటు కాంగ్రెస్ పాలనలో సమస్యలు, ఆపిన పనులను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. బుధవారం మీడియాతో కేటీఆర్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకొని తిరిగినా.. సర్పంచ్ ఎన్నికల్లో ఎన్ని స్థానాలు వచ్చాయో అందరూ చూశారని అన్నారు. పటాన్ చెరులో కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా BRS కే ఓటు వేయమని చెప్తున్నారని పేర్కొన్నారు. "జిల్లాలు తొలగిస్తారన్న ఆందోళన కొత్త జిల్లాల్లో ఉంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే జిల్లాల తొలగింపునకు అనుమతి ఇచ్చినట్లు ఉంటుంది. ప్రజలకు ఆ అంశాలను కూడా వివరిస్తాం. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరిట జిల్లా ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. జిల్లాల సంఖ్య పెంచుతామన్న హస్తం పార్టీ.. ఇప్పుడు ఎలా తగ్గిస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలి. సికింద్రాబాద్ కోసం ఉద్యమించిన ఎవరినీ మేం అరెస్ట్ చేయలేదు. ఎప్పుడూ సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా వ్యవహరించలేదు. లేని ఫ్యూచర్ సిటీ తీసుకొచ్చి జంట నగరాల అస్తిత్వం దెబ్బతీయడం, సికింద్రాబాద్‌లో స్థానికులు చేస్తున్న ఉద్యమంపై సీఎం సమాధానం చెప్పాలి.

## తెలంగాణలో మద్యం ప్రియులకు బిగ్ షాక్!

**సంగారెడ్డి:**
తెలంగాణలో మద్యం ప్రియులకు ఊహించని షాక్ తగలనుంది. ముఖ్యంగా వేసవిలో చల్లటి బీరు తాగి రిలాక్స్ అవుదామనే వారికి మాత్రం ఇది చేదు వార్తే. ఎందుకంటే.. వచ్చే వేసవి నాటికి రాష్ట్రంలో బీర్ల సరఫరా తగ్గిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు కారణం సింగూరు ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేయడమే. ప్రాజెక్ట్‌కు, బీర్లకు ఏంటి సంబంధం అనుకుంటున్నారా.. అయితే.. ఇది తెలుసుకోండి.



02

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం జనవరి 22, 2026

## తెలంగాణ పోలీసుల చారిత్రాత్మక నిర్ణయం..

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్ సీపీ సజ్జనార్ తాజాగా మాట్లాడుతూ..'తెలంగాణ పోలీసుల చారిత్రాత్మక నిర్ణయం, ఘటనా స్థలంలోనే ఎఫఛవతీతీచఆర్ నమోదు చేయడం. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోలీసులే బాధితుల ఇంటి వద్దకు వెళ్తారు. హైదరాబాద్‌లో పకడ్బందీగా అమలులోకి విక్టిమ్ సిటిజన్ సెంట్రిక్ విధానం. బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా నూతన విధానం ఉంటుంది. ఆత్మహత్యలు, అసహజ మరణాలు, రోడ్డు ప్రమాదాలు, చోరీలు, దోపిడీలు, వాహన దొంగతనాలు, మహిళలు, పిల్లలపై నేరాలు, ర్యాగింగ్ కేసులకు వర్తింపు ఉంటుంది. సమాచారం అందగానే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నేరుగా ఫిర్యాదు స్వీకరిస్తారు.
నూతన విధానంలో బాధితుడు ఆసుపత్రిలో ఉన్నా అక్కడికే వెళ్లి ఎఫఛవతీతీచఆర్ నమోదు చేస్తారు. బాధితుల గౌరవం, గోప్యతకు భంగం కలగకుండా సేవలు ఉంటాయి. విధానం అమలులో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధితులను అకారణంగా స్టేషన్‌కు పిలిస్తే సంబంధిత అధికారులదే బాధ్యత. ప్రతీ కేసును డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు. ఫిర్యాదు లేదా ఎఫఛవతీతీచఆర్ నమోదు జరగకపోతే హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నంబర్ 94906 16555కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలకు ఇప్పటికే ప్రారంభమైన సీ-మిత్రతో పాటు ఈ విధానం ప్రజలకు మరింత మేలు చేస్తుంది' అని చెప్పుకొచ్చారు.

## అందుకే గాంధీభవన్ వదిలా: జీవన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి
అందుకే అది జీర్ణించుకోలేకపోయానని, పీసీసీకి క్షమాపణలు చెప్పి గాంధీ భవన్ నుంచి బయటకి వెళ్లిపోయానని జీవన్ రెడ్డి తెలిపారు.
స్పీకర్‌తో తానే స్వయంగా పార్టీ మారలేదని చెప్పారని అలాంటి వారిని సమావేశానికి పిలవాల్సిన అవసరమేముందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పోరాడిన నాయకులను చులకన చేస్తున్నారని పార్టీలో ఇటువంటి పరిస్థితి వస్తుందని తాను ఊహించలేదన్నారు. నిన్నటి వరకూ సైతం బీఆరచవతీతీచస్ ఎమ్మెల్యే చేస్తున్న అక్రమాల పై పోరాటం చేశాను. ఇప్పుడేమో మీటింగ్ లో అలాంటి వ్యక్తి ని పక్కను కూర్చోబెట్టారు. రాజ్యాంగాన్ని ఉల్లంగించిన వ్యక్తి ని పార్టీ అంతర్గత సమావేశంలో కూర్చోబెట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న సమావేశం పార్టీ విధానానికి రాహుల్ గాంధీ, ఖర్గే, సోనియాగాంధీ విధానానికి వ్యతిరేకంగా జరుగుతుందన్నారు. రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అప్రతిష్ఠ తెచ్చేలా ఈ సమావేశం జరిగిందన్నారు. నాలుగు దశాబ్దాలుగా తాను కాంగ్రెస్‌లో కొనసాగుతున్నానని కాంగ్రెస్ పార్టీ తనకు ఎంతో విలువ ఇచ్చిందని జీవన్ రెడ్డి తెలిపారు.
తాను ఎన్నో కష్టాలు భరించి పార్టీలో ఉన్నానని ఇప్పుడు దాని నుండి ఎందుకు వెళ్లిపోతానన్నారు. కాంగ్రెస్ తనపార్టీ అని కేవలం ఈ రోజు జరిగిన మీటింగ్ కు మాత్రమే నిరసనగా బయటకి వెళుతున్నానని తెలిపారు.

## మాపై ఆరోపణలు చేసి.. ఇప్పుడు 'గ్రీన్ కో'తో చర్చలా

మొదటి పేజీ తరువాయి
సింగరేణి బొగ్గు గనుల కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేసినా సరే. ఫార్ములా-ఇ రేసులో మేం 'గ్రీన్ కో'కు లబ్ధి చేకూర్చామని అన్నారు. ఇప్పుడు దావోస్‌లో వారితోనే రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. గ్రీన్ కోను కాపాడేందుకు బ్యాగులు తీసుకుంటున్నారా దావోస్‌లో ఏపీ భాజపా ఎంపీ సహా అందరితోనూ మంత్రులు చర్చలు జరుపుతున్నారు. ఇది దీనికి సంకేతం" అని కేటీఆర్ ప్రశ్నించారు.

**అభ్యర్థిని కాదు.. కారు గుర్తును చూసి ఓటెయ్యాలి**

అంతకుముందు పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సింగరేణిలో గతంలో ఎప్పుడూ లేనంత దోపిడీ జరుగుతోందన్నారు. కొత్త విధానంలో రూ.6వేల కోట్లను కాంగ్రెస్ నేతలు పంచుకుంటున్నారని ఆరోపించారు. రెండేళ్లలో రూ.2.5 లక్షల కోట్ల అప్పు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఏం చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్? కేసును రెండేళ్లుగా సాగదీస్తున్నారని మండిపడ్డారు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలంటే అభ్యర్థులు ఎవరని కాకుండా, కారు గుర్తును చూసి ఓటెయ్యాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి
"బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్ కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టింది. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారుసింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలి. సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది" అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.
మార్చి నాటికి పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 150 ఎకరాల్లో ఉండే చెరువు ప్రస్తుతం 90 ఎకరాలే ఉందన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చెరువులోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## సింగరేణిపై వ్యాఖ్యలు.. కిషన్‌రెడ్డికి మహేష్ గౌడ్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ..'కిషన్ రెడ్డి పలుకులు బీఆర్ఎస్, నేతలవి. కేటీఆర్, హరీష్ దారిలో కిషన్ రెడ్డి ఉన్నారు. గనుల శాఖ మంత్రిగా ఉన్నారు కదా విచారణ జరపమనండి.. ఎవరు వద్దన్నారు. టెండర్ల అవకతవకలపై చర్చకు రండి. ఆరోపణలు చేయడం కాదు.. దమ్ముంటే నిజాలపై చర్చకు రండి. గత బీఆరచవతీతీచస్ హయంలో అవకతవకలపై దర్యాప్తు అవసరం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పారదర్శకత వచ్చింది' అని వ్యాఖ్యలు చేశారు.
ఇదిలా ఉండగా.. అంతకుముందు కిషన్ రెడ్డి టెండర్ల విషయమై సంచలన ఆరోపణలు చేశారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో కాంగ్రెస్ కూడా బీఆరచవతీతీచస్ తరహాలోనే పనిచేస్తోందన్నారు. టెండర్ల విషయాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని నివేదికలు వస్తున్నాయి. ఎక్కడా లేని సైట్ విజిట్ అనే కొత్త నిబంధన పెట్టారు. రాష్ట్ర పెద్దల ఆదేశంతోనే ఇది జరిగింది. దేశంలో అనేక గనులను కేంద్రం పారదర్శకంగా వేలం నిర్వహిస్తోంది. తెలంగాణ చేతిలో ఒక్క నైనీ కోల్ బ్లాక్ పెడితే అక్రమాలకు తెర లేపారు. ఈ వివాదంలోకి నన్ను లాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సింగరేణిని బంగారు బాతుగా కాంగ్రెస్ చూస్తోంది. సింగరేణి బొగ్గు క్వాలిటీ పడిపోయింది. దీనిపై దృష్టి పెట్టే పరిస్థితి లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని కలుషితం చేశాయి. సింగరేణి భవిష్యత్ అంధకారంగా మారే పరిస్థితి ఉంది. అనేక జిల్లాల్లో సింగరేణి భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరికి నచ్చిన విధంగా వారికి భూములు ఇస్తున్నారని అన్నారు.

## తెలంగాణలో మద్యం ప్రియులకు బిగ్ షాక్!

మొదటి పేజీ తరువాయి
సింగూరు డ్యామ్ సెఫ్టీ రివ్యూ ప్యానెల్ సూచనలు మేరకు ఈ వేసవిలో ప్రాజెక్ట్‌లోని నీటిని ఖాళీ చేసి అధికారులు మరమ్మతులు చేయనున్నారు. దీంతో, సంగారెడ్డిలోని నాలుగు ప్రధాన బెవరేజెస్ కంపెనీలకు సింగూరు నుంచే వెళ్లే నీటి సరఫరా ఆగిపోతుంది. నీటి వనరులు లేని కారణంగా బీర్ల కంపెనీలలో ఉత్పత్తి భారీగా తగ్గిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం సింగూరు జల మండలి నుంచి బీర్ల ఫ్యాక్టరీలకు రోజుకు 44 లక్ష లీటర్ల నీటి సరఫరా జరుగుతుంది. ఈ నేపథ్యంలో నీటి సరఫరా లేకపోతే ఉత్పత్తి నిలిచిపోనుంది. అలాగే, సిటీలో మంచి నీటి సరఫరాకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.
మరోవైపు.. సంగారెడ్డి జిల్లాలోని ఫ్యాక్టరీల నుంచి 11 రాష్ట్రాలకు బీర్ల సరఫరా జరుగుతోంది. నామమాత్రపు ధరకే బీర్ల ఫ్యాక్టరీలకు నీటి సరఫరా అందిస్తున్నారు. ఇప్పుడు అధిక ఛార్జీలు వసూలు చేసి నీటి సరఫరా చేస్తే బీర్ల ధరలకు రెక్కలు వచ్చే అవకాశం లేకపోలేదు. ఇదే సమయంలో సింగూరు ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేస్తున్నా దృష్ట్యా ఫ్యాక్టరీలకు భారీ నష్టం జరిగే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. అదే జరిగితే ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాల నుంచి బీర్లను కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు తలెత్తుతాయి. దీంతో, బీర్ల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రానున్న వేసవి దృష్ట్యా బీర్ల ఉత్పత్తి తగ్గరాదని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఇందు కోసం తగిన ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తోంది.

## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

మొదటి పేజీ తరువాయి
తెలంగాణ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో, రాష్ట్రంలో పార్టీని పునరుద్ధరించి బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
సంస్థాగత పునర్నిర్మాణం, సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని కూడా ఆయన నాయకులను కోరారు. ఈ నేపథ్యంలో, తెలంగాణలో టీడీపీ, జనసేన మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయవచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఏది ఏమైనా మరో మూడు రాజకీయ పార్టీలు తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తుండటంతో ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపబోతోందనేది హాట్ టాపిక్ గా మారింది.

## తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీ ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి
**పాలసీ ముఖ్యాంశాలు**

- » **ప్రపంచ స్థాయి లక్ష్యం: 2030 నాటికి 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాలు**
- » **గ్రీన్ ఫార్మా సిటీ: జీరో లిక్విడ్ డిశ్చార్జ్, నెట్-జీరో ప్రమాణాలతో పర్యావరణహిత పారిశ్రామిక క్లస్టర్**
- » **ఫార్మా విలేజ్ లు: హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ వెంబడి 1,000--3,000 ఎకరాల విస్తీర్ణంలో 10 ప్రత్యేక హబ్ లు**
- » **జీనోమ్ వ్యాలీ విస్తరణ: షేర్డ్ ల్యాబ్స్‌తో కూడిన కొత్త బయో-ఇన్నోవేషన్, బయోమాన్యుఫాక్చరింగ్ క్లస్టర్**
- » **వన్‌బయో: దేశంలోనే తొలి గ్రోత్-ఫేజ్ బయోఫార్మా స్కేల్-అప్ కేంద్రం**
- » **లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ ఫండ్: రూ.1,000 కోట్ల (111 మిలియన్ డాలర్లు) వరకు విస్తరించగల ప్రత్యేక నిధి**
- » **టాలెంట్ అభివృద్ధి: గ్లోబల్ ప్రమాణాల విద్య కోసం తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్**

## సస్పెండైన అదనపు కలెక్టర్ ఇంట్లో సోదాలు.. భారీగా అక్రమాస్తుల గుర్తింపు



**హనుమకొండ: సస్పెన్షన్‌లో ఉన్న హనుమకొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్‌రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. దీంతో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు అతడి ఇల్లు సహా ఏడు చోట్ల సోదాలు చేపట్టారు. సోదాల్లో వెంకట్‌రెడ్డి వద్ద భారీగా అక్రమాస్తులు ఉన్నట్లు తేల్చారు. రూ.4.65 కోట్లు విలువ చేసే విల్లాతోపాటు ఒక ఫ్లాట్ ఉన్నట్లు గుర్తించారు. రూ.60లక్షలు విలువ చేసే వ్యాపార దుకాణం, రూ.65లక్షలు విలువ చేసే ఎనిమిది ఓపెన్ ప్లాట్లు, 14.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ రూ.వందల కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. వీటితోపాటు ఇంట్లో రూ.30 లక్షల నగదుతో పాటు రూ.44.03 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్?, 297 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గతనెలలో రూ.60వేల లంచం తీసుకుంటూ వెంకట్‌రెడ్డి ఏసీబీకి చిక్కారు. పాఠశాలకు అనుమతి విషయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారు. దీంతో ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది.**

## ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం.. ఒకరు మృతి



జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ కుటుంబం ఆత్మహత్యకు యత్నించగా.. ఒకరు మృతి చెందారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విజయనగర్ కాలనీకి చెందిన సతీశ్‌కుమార్‌కు భార్య ఆమని, కుమారుడు నితీశ్?, కుమార్తె శ్రీజావళి ఉన్నారు.
కొంతకాలంగా సతీశ్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. దీంతో మనస్తాపానికి గురైన సతీశ్ దంపతులు.. రెండ్రోజుల క్రితం పుట్టుకతోనే దివ్యాంగురాలైన కుమార్తె శ్రీజావళి(18)ని చంపేశారు. మిగితా ముగ్గురు మృతదేహంతోనే రెండు రోజులుగా ఇంట్లో ఉన్నారు. బుధవారం వీరు చేతులు కోసుకొని బలవన్మరణానికి యత్నించారు. ఈ విషయాన్ని నితీశ్ తన స్నేహితుడికి సమాచారం అందించాడు. దీంతో పోలీసులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ముగ్గురిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## 'పెద్ద వాళ్ల మెప్పు కోసమే భట్టిపై తప్పుడు కథనాలు'




తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై దురుద్దేశ పూర్వకంగానే ఏబీఎన్? కథనాలు రాసిందని దళిత సంఘాలు మండిపడ్డాయి. డిప్యూటీ సీఎంపై ఏబీఎన్ రాసిన తప్పుడు కథనాలను ఖండించాయి దళిత సంఘాలు.
ఈ మేరకు దళిత సంఘాల నేతలు ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.."ఏబీఎన్ రాధాకృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి. భట్టిపై దురద్దేశపూర్వకంగాకథనాలు రాశారు. నైనీ బ్లాక్‌పై ఆంధ్రజ్యోతిది ఊహాజనిత వార్త.ఇంధన శాఖకు భట్టి అర్హులు కారని ఎలా రాస్తారు?, భట్టి ఎదుగుదలను అడ్డుకునేందుకు తప్పుడు కథనాలు. పెద్ద వాళ్ల మెప్పు కోసమే తప్పుడు వార్తలు రాశారు' అని దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

## 16మంది అధికారులకు ఐఏఎస్ హోదా.. అభినందనలు తెలిపిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీస్ అధికారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సుదీర్ఘ కాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర సివిల్ సర్వీస్ అధికారులకు ఈ నిర్ణయంతో భారీ ఊరట లభించింది. వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ హోదా కల్పిస్తూ కేంద్రం గెజిట్ విడుదల చేసింది.**
**16మంది అధికారులకు ఐఏఎస్ హోదా.. అభినందనలు తెలిపిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీస్ అధికారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సుదీర్ఘ కాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర సివిల్ సర్వీస్ అధికారులకు ఈ నిర్ణయంతో భారీ ఊరట లభించింది. వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ హోదా కల్పిస్తూ కేంద్రం గెజిట్ విడుదల చేసింది. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తూ మొత్తం 16 మంది అధికారులకు అవకాశం కల్పించింది. ఈమేరకు సిబ్బంది, శిక్షణ శాఖ బుధవారం (జనవరి 21) గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 2022, 2023, 2024 సంవత్సరాలకు సంబంధిత అధికారులను ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ క్యాడర్?కు కేటాయిస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు నోటిఫికేషన్?లో పేర్కొన్నారు.
తెలంగాణ అధికారులకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ హోదా కల్పించడం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎంపికైన అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీదియా వేదికగా పేర్కొన్నారు." భారత పరిపాలనా సేవకు నియమితులైన తెలంగాణ రాష్ట్ర పౌర సేవ అధికారులకు హృదయపూర్వక అభినందనలు. ఈ గుర్తింపు సంవత్సరాల అంకితభావం, ప్రజా సేవను ప్రతిబింబిస్తుంది. జాతి నిర్మాణంలో మీరు ఉన్నత బాధ్యతలను నిర్వహిస్తున్నందున మీరు గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను" అంటూ పేర్కొన్నారు.
IAS హోదా దక్కిన అధికారుల్లో డి. మధుసూదన్ నాయక్, ఎం.సత్యవాణి, జె.భవానీ శంకర్, జి.లింగయ్య నాయక్, ఎ. నరసింహా రెడ్డిచ, జి. వీరారెడ్డి, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, యు.రఘురామ్ శర్మ, పి.చంద్రయ్య, జి.ముకుంద రెడ్డి, ఎ.భాస్కర్ రావు ఉన్నారు. వై.వి.గణేష్, అబ్దుల్ హమీద్, బి.వెంకటేశ్వర్లు, ఎన్.ఖీమ్యా నాయక్, కె.గంగాధర్? ఉన్నారు. అయితే, ఈ నియామకాలు తెలంగాణ హైకోర్టులో పెండింగ్?లో ఉన్న రిట్ పిటిషన్ తుది తీర్పునకు లోబడి ఉంటుందని కేంద్ర ప్రభుత్వంజారీ చేసిన నోటిఫికేషన్?లో స్పష్టం చేసింది.

## మేడారం జాతరలో కుక్కకు తులాభారం.. మరో వీడియో రిలీజ్ చేసిన తెలుగు హీరోయిన్



మేడారం జాతరలో పెంపుడు కుక్కను తూకం వేసి మొక్కు చెల్లించుకున్న టాలీవుడ్ హీరోయిన్ పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవయ్యాయి. ఇది అమ్మవార్లను అవమానించడమేనంటూ చాలా మంది హీరోయిన్ తీరును తప్పుపట్టారు. ఈ క్రమంలో తనపై వస్తోన్న విమర్శలపై స్పందిస్తూ మరో వీడియోను రిలీజ్ చేసిందీ అందాల తార.
ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర గా మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరగా గుర్తింపు ఉంది. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరకు కోట్లాది మంది భక్తులు తరలివస్తారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ జాతరను రాష్ట్ర పండగగా గుర్తించింది. అలాంటి మేడారం జాతరలో తన అత్యుత్సాహంతో విమర్శల పాలైంది టాలీవుడ్ యంగ్ హీరోయిన్ టీనా శ్రావ్య. ఈ జాతరలో నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో టీనా కూడా వన దేవతలకు బెల్లాన్ని సమర్పించింది. అయితే తన పెంపుడు కుక్కని తక్కెడలో కూర్చొపెట్టి సమ్మక్క, సారలమ్మకు బెల్లాన్ని మొక్కుగా చెల్లించడం తీవ్ర వివాదస్పదమైంది. ఈ వీడియోను స్వయంగా ఆమె తన ఇన్ స్టాలో షేర్ చేయడంతో క్షణాల్లోనే వైరల్ గా మారింది. చాలా మంది టీనా తీరును తప్పుపట్టారు. నటి అమ్మవార్లను అవమానించిందని, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందంటూ నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. దీంతో తప్పు తెలుసుకున్న టీనా తాజాగా క్షమాపణలు చెప్పింది. ఈమేరకు ఇన్?స్టాగ్రామ్? స్టోరీలో ఓ వీడియో రిలీజ్? చేసింది.
'మేడారం జాతరలో జరిగిన దానిపై మీ అందరికీ ఒక క్లారిటీ ఇవ్వడంతో పాటు క్షమాపణలు చెప్పడానికి ఈ వీడియో చేస్తున్నాను. నేను పోస్ట్? చేసిన వీడియో వైరల్? అయ్యాక తెలిసింది అది కరెక్ట్? కాదని. నేను పెంచుకుంటున్న కుక్కకి 12 ఏళ్లు. దానికి ఇటీవలే ట్యూమర్? సర్జరీ అయింది. అది మంచిగా కోలుకోవాలని సమ్మక్క, సారలక్కకు మొక్కుకున్నాను. అనుకున్నట్లుగానే కుక్క కోలుకుని బాగా నడుస్తోంది. అందుకే మొక్కు చెల్లించాలని నా కుక్కతో బంగారం (బెల్లం) తూకం వేయించాను. అది నేను ప్రేమతో, భక్తితో మాత్రమే చేశాను. అంతేకానీ ఎవరినీ కించపరచాలన్న ఉద్దేశంతో మాత్రం చేయలేదు. మన మేడారం జాతర సాంప్రదాయం ప్రకారం, గిరిజనుల ఆచారం ప్రకారం అది తప్పని నేను ఇప్పుడు తెలుసుకున్నాను. నేను చేసిన పొరపాటు వల్ల ఎవరైనా హర్ట్? అయి ఉంటే క్షమించండి. ఇలాంటి పొరపాట్లు మళ్లీ పునరావృతం కానివ్వను. మన సంస్కృతి, సాంప్రదాయాలను ఎప్పుడూ గౌరవిస్తాను. ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించమని కోరుతున్నాను' అని చేతులెత్తి క్షమాపణలు చెప్పింది టీనా.

# కేరళలో మళ్ళీ కుంభమేళ

## 271 ఏళ్లకు మహామాఘ మేళ మహోత్సవం

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

**» జనవరి 17 నుండి ఫిబ్రవరి 3 వరకు**
**» సనాతన సంస్కృతి లోనికి తిరిగి పయనిస్తున్న కేరళ**
**» వేద మంత్రం ఘోషతో పులకించిన కేరళ**
**» మహామాఘ కుంభమేళా చుట్టూ ఉన్న అనిశ్చితి ముగిసింది, జనవరి 18, 2026 నుండి ఫిబ్రవరి 3, 2026 వరకు జరగనున్న మహామాఘ కుంభమేళ కార్యక్రమానికి సన్నాహాలు తిరిగి ప్రారంభించడానికి మలప్పురం జిల్లా యంత్రాంగం షరతులతో కూడిన అనుమతిని మంజూరు చేసింది**

అధికారులు వేదిక వద్ద నిర్మాణ సంబంధిత కార్యకలాపాలను నిలిపివేస్తూ స్టాప్ మెమో జారీ చేసిన తర్వాత నిర్వాహకులు భక్తులలో రోజుల తరబడి ఆందోళన నెలకొంది. రెవెన్యూ అధికారులు ఇప్పుడు పనులు కొనసాగించడానికి అనుమతి ఇవ్వడంతో, కేరళలో రెండవ పొడవైన



నది అయిన భరతపుళ ఒడ్డున తిరునవాయ వద్ద కుంభమేళా-మహామాఘ్ మహోత్సవం కోసం సన్నాహాలు తిరిగి ప్రారంభమయ్యాయి.
మలప్పురం జిల్లా కలెక్టర్ కార్యక్రమ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశం తర్వాత ఈ అనుమతి మంజూరు చేయబడింది.

**ఈ సమావేశంలో ఇసుక నది ఒడ్డున తాత్కాలిక వంతెన నిర్మాణంతో సహా సన్నాహక పనులను కఠినమైన షరతులకు లోబడి అనుమతించాలని నిర్ణయించారు.**

కలెక్టర్ వివరణాత్మక మార్గదర్శకాలను జారీ చేశారని, పాల్గొనేవారి భద్రత , నది సంరక్షణ ప్రాథమిక ఆందోళనలుగా పేర్కొన్నారని నివేదికలు సూచిస్తున్నాయి.

తాత్కాలిక నిర్మాణ పనులు చట్టవిరుద్ధమని పేర్కొంటూ తిరునవాయ గ్రామ అధికారి ఇటీవల స్టాప్ మెమో జారీ చేసిన నేపథ్యంలో తాజా పరిణామం ప్రాముఖ్యతను సంతరించుకుంది.
ముందస్తు అనుమతి లేకుండా తాత్కాలిక వంతెన నిర్మాణం మరియు మట్టి మూవర్లను ఉపయోగించి నదీ గర్భం నుండి ఇసుకను తొలగించడం ఉల్లంఘనలు అని ఉత్తర్వులో పేర్కొంది. అయితే, నిర్వాహకులు ఈ చర్యను వ్యతిరేకించారు, స్టాప్ మెమోకు వ్యతిరేకంగా నిరసన తెలిపా.
కుంభమేళాలో ప్రతి రోజు పది లక్షలకు పైగా భక్తులు పాల్గొంటారని అంచనా.

**» దేశంలోని పురాతన హిందూ సన్యాసులలో ఒకటైన జునా అఖాడ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్నారు**

దాదాపు 250 సంవత్సరాల క్రితం వరకు కేరళలో జరిగిన పురాతన పండుగ అయిన మహా మఖంను పునరుద్ధరించడం ఈ చొరవ లక్ష్యం.
ఈ కార్యక్రమం అధికారికంగా ప్రారంభమయ్యేలా జనవరి 16న ఆచారాలు , పూజలు ప్రారంభమయ్యాయి. ఈ ఆచారాలను స్వామి అభినవ బాలానంద భైరవ నడిపిస్తారు. కేరళలోని వివిధ హిందూ వర్గాలకు చెందిన భక్తులు వారి వారి ఆచారాలకు అనుగుణంగా నిర్వహిస్తారు.
జనవరి 17న చెరుముక్కు వైదికన్ వల్లభన్ అక్కితిరిప్పాడ్ నేతృత్వంలో వైదిక శ్రాద్ధ క్రతువును కాగా, పితృ యాన వీరసాధన క్రియను అయినపుల్లి వైశాఖం ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

**» మహామాఘ సభాపతి' మహామండలేశ్వర్ స్వామి ఆనందవనం భారతి మాట్లాడుతూ, ఆచారాలు, ఉత్సవాలు మరియు కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూసుకోవడానికి గరిష్ట సంఖ్యలో భక్తులు పాల్గొనడానికి వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు**

గత కొన్ని రోజులుగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భక్తులు కుంభమేళా ప్రణాళిక ప్రకారం జరుగుతుందా లేదా అని ఆందోళన చెందుతున్నారు. 270 సంవత్సరాల తర్వాత ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, ఉత్సాహం ఇంకా ఎక్కువగానే ఉంది.
ఇప్పుడు ప్రతిష్టంభన తొలగిపోవడంతో, భక్తులు ఉపశమనం వ్యక్తం చేశారు మరియు చారిత్రాత్మక సమావేశంలో పాల్గొనడానికి కొత్త ఆసక్తిని వ్యక్తం చేశారు.

**» చేరమాన్ పెరుమాళ్ కాలంలో తిరునవాయలో చారిత్రాత్మకంగా మహా మఖం జరుపుకునేవారు మరియు ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి జరిపేవారు**

ఉత్తర భారతదేశంలోని కుంభమేళాకు ప్రతిరూపంగా పరిగణించబడే ఈ దక్షిణ భారత కుంభమేళాగా ఈ మాఘ మేళ ప్రసిద్ధి గాంచింది.

**» భారతదేశంలో అతిపెద్ద సన్యాసుల క్రమం మరియు కుంభమేళా సంప్రదాయంతో ముడిపడి ఉన్న కీలకమైన సంస్థ అయిన స్వామి ఆనందవనం భారతి నేతృత్వంలోని జునా అఖారా పర్యవేక్షణలో తిరునవాయలో జరుగుతున్న కేరళ కుంభమేళ నిర్వహించబడుతోంది**

సనాతన ధర్మానికి మబ్బులు కమ్ముకుంటాయేమో గానీ సూర్య ప్రకాశం లాంటి ఈ సంస్కృతి నిత్య నూతన తేజస్సుతో పునః పునః తన పరిమళాన్ని వెదజల్లుతూనే ఉంటుంది.

# అల్లకల్లోలంలో అందోలు-జోగిపేట మున్సిపాలిటీ రిజర్వేషన్లు




**-రసవత్తరంగా జరగనున్న ఎన్నికలు**
**-రిజర్వేషన్ కిరికిరితో సతమతమవుతున్న అభ్యర్థులు**
**-ఎవరి దారి ఎటు పోతుందో తెలియని అయోమయం**
**-గట్టు దాటేదెట్ల అంటున్న ప్రధాన పార్టీలు**
**-అందరిని పరేషాన్ చేస్తున్న ఎన్నికల ప్రక్రియ**

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి (చాపల సత్యం):**
సంగారెడ్డి జిల్లా అందోలు జోగిపేట మున్సిపాలిటీలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతూ రణరంగం అవుతుంది. ఒక దశలో చూస్తే ఎవరు ఎవరికి చెక్ పెట్టాలో తెలియని అయోమయం నెలకొంది. ఇది ఇలా ఉండగా ఈ మున్సిపాలిటీలో 20 వార్డులతో మమేకమైన సభ్యుల ఏర్పాటు కోసం అధికారులు అన్ని విధాలుగా ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ ఇక్కడి రిజర్వేషన్ల ప్రకటన మాత్రం అధికారులపై నిందలు






మోపింది. ఈ నింద భరించే వారు ఎవరెవరో గత కొన్ని రోజులుగా అందోలు-జోగిపేట మున్సిపల్ రిజర్వేషన్లలో పలు ఊహాగానాలు వెలుగు చూస్తున్నాయి. కాగా జోగిపేట నడిబొడ్డున ఖద్దర్ కడక్ చూపించే లీడర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఇలాఖలో అయన ప్రధాన అనుచరులకు మాత్రం ఒక్కసారిగా జ్వరం పుట్టుకుంది. ఆరోగ్య మంత్రి సేవలు వారికి ఎలా అందుతాయో తెలియదు కానీ రాజకీయ ఇతివృత్తంలో ఇదో మైలురాయి. ఆరోగ్య శాఖ మంత్రి ఇలాఖలో మున్సిపల్ ఎన్నికల్లో అసక్తిరేపుతుంది. ఎందుకంటే ఇటీవల అందోలు గడ్డపై ఉన్న అధికార పార్టీ కార్యాలయంలో ఆశావహులు, అభ్యర్థిత్వానికి చూపే తపన దారి తప్పడంతో క్రమశిక్షణ కోల్పోయింది. మంత్రి కనుసన్నుల్లో అనుచరులు, అభ్యసత్వానికి చూపే తపన దారి తప్పి క్రమశిక్షణ కోల్పోయిందని పలువురు అంటున్న నిజం.

మంత్రి కనుసన్నల్లో ఉండే వారే క్రమశిక్షణ తప్పి దుర్భాషలకు దిగారు. రిజర్వేషన్ల ప్రక్రియ వెలువడిన ప్రకటనను వారు అధికార పార్టీ మత్తులో ఆ పార్టీ ప్రతిష్టను బజారుకీర్చారు. జోగిపేట నడిబొడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలకు విఘాతం కలిగించేలా చేశారు. కేవలం 20 వార్డుల నాయకులు మంత్రికి పరేషాన్ చేసినా బాగోతం ఇది. మంత్రి సఖ్యతతో, సయోధ్యతో వ్యవహరిస్తూ తమ క్యాడర్ ను ఇక్కడ పదులపరుచుకోవడంలో ఆయనకు కొద్దిగా ఇరకటం అయిందని చెప్పవచ్చు. ఎంతో కాలంగా జెండాలు మోసిన కార్యకర్తలు మంత్రి కనుసన్నుల్లో పనిచేస్తూనే పార్టీ ఫిరాయించిన నేతలు మంత్రి రాజకీయ చతురత వాడడం ఇక్కడి మంత్రి బాధ్యతను గుర్తుచేస్తుంది అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. దశాబ్ద కాలంగా దామోదర్ రాజనర్సింహ ఉపముఖ్యమంత్రిగా వెలిగిన రోజులలో ఈ నియోజకవర్గానికి ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఆయన చెక్కు చెదుర లేదు. గెలిచినా ఓడిన ప్రజాజీవనమే సంకల్పం అంటూ కార్యకర్తలకు పదే పదే పిలుపు నిచ్చిన మంత్రికి ఈ పురపాలక ఎన్నిక తలకు మించిన భారమైంది. ఎందుకు... నాయకత్వ లోపమా లేక కార్యకర్తల సమన్వయ లోపమా నాయకుల అసంతృప్తి అన్నది అంతుచిక్కని ప్రశ్న.

# కొంతాన్ పల్లిలో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించిన

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన**
**- గ్రామ సర్పంచ్ చింతలవిజయ వెంకట్రాంరెడ్డి**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జనవరి 21**
మెదక్ జిల్లాశివంపేట్ మండల్ కొంతాన్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా కొంతాన్ పల్లి క్లస్టర్కు చెందిన గ్రామాల క్రీడా పోటీలను నేడు ఘనంగా ప్రారంభించారు. శివంపేట్ మండల్ తాజా మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్రీ చింతల వెంకట్ రామ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.



అనంతరం కొంతాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి పరిశీలించారు. భోజన నాణ్యత, సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, పిల్లలతో కలిసి భోజనం చేశారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నిర్భయంగా చెప్పాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బొల్లారం కుమార్, గొల్ల యాదగిరి, వడ్ల లక్ష్మణ్, చాకలి శ్రీనివాస్, జంగం భూమలింగం, నాగరాజు తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలను సంరక్షించాలి

**- పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి కోడెలను తీసుకువెళ్ళే రైతులు వాటిని సంరక్షించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా? ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా



ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. గత, ప్రస్తుత ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనుల కోసం స్టోన్ పరిశీలన

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా బుధవారం నిర్మాణానికి వినియోగించనున్న స్టోన్ను సివిల్ ఇంజనీర్ ఎం.ఎస్ శంకర్, స్థపతి పి.గణేశన్ తో పాటు కాంట్రాక్టర్ జగన్ మోహన్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోటప్పకొండ బల్లికుర్వ ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి తీసుకురానున్న స్టోన్ నాణ్యతను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో చేపట్టే ఉద్దేశంతో, ఈ స్టోన్ నమూనాలను ఐఐటి చెన్నైకి పంపించి నాణ్యత పరీక్షలు (టెస్టులు) నిర్వహించనున్నట్లు ఇంజనీర్ తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.



# స్వీయ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరి

**- జిల్లాలో నో హెల్మెట్ -- నో పెట్రోల్ పకడ్బందీగా అమలు**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారుల ప్రాణ నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నో హెల్మెట్ -- నో పెట్రోల్ నిబంధనను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ యజమానులు, సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, హెల్మెట్





లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని అవగాహన కల్పించి, ప్రతి పెట్రోల్ బంక్ వద్ద నో హెల్మెట్ -- నో పెట్రోల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం



చెల్లించుకోవాల్సి వస్తోందని, ముఖ్యంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# న్యాయవాదికి శాలువాతో సన్మానం



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ భావన ఋషి సమాజ సేవా పద్మశాలీ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన న్యాయవాది దూస రఘు ను బుధవారం బార్ హాల్లో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ గౌడ్, సుంకపాక నవీన్, బొడ్డు గంగరాజు, బీమా మహేష్ బాబు, మారు మొఖం అనిల్ కుమార్, తదితరులున్నారు.

# మంథని చరిత్రను రూపుమాపే ప్రయత్నం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్?...

**- సొంత కుటుంబంపేరు కోసం కోట్ల నిధులు వృధా చేస్తుండు**
**- చరిత్రను కాపాడాలంటూ మేధావులకు లేఖలు రాస్తున్నా**
**- నిలదీయకపోతే మంథని మూలాలను మట్టిలో కలిపేస్తడు**
**- రూపురేఖలుమార్చి తండ్రి పేరు పెట్టాలని కుట్ర చేస్తుండు**
**- అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదు**
**- తమ హాయాంలో ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి చేశాం**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**కరపత్రం ప్రతినిధి మంథని జనవరి 21**
మన పూర్వీకులు పొందుపర్చిన మంథని పట్టణాన్ని ద్వంసం చేసి చరిత్రను రూపుమాపేందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ తాత ముత్తాతల కాలం నుంచి మంథనికి ఒక చరిత్ర ఉందని ఆ రోజుల్లోనే ఏది ఎక్కడ ఉండాలో ఆలోచన చేసి పొందుపర్చిండ్లని తెలిపారు. మంథని పట్టణ పరిధి అబాదీ స్థలంలో ఉందని పరిధి దాటితేనే రెవెన్యూ స్థలం మొదలవుతుందన్నారు.ఆనాడు టౌన్ మున్సిపాలిటిగా ఉన్న సమయంలో చైర్మన్?గా సువర్ణ చంటయ్య, ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యేగా గులుకోట శ్రీరాములు ఉండేవారని, అలాంటి గ్రామాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసే విధంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తన సొంత కుటుంబం పేరు కోసం ఆయన తండ్రి పేరు పెట్టుకోవడానికి వందల కోట్లను వృధా చేస్తూ మంథని చరిత్రను మట్టిలో కలుపే ప్రయత్నం ప్రారంభించారని అన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రయత్నాలను, కుట్రలను అరికట్టాల్సిన బాధ్యత ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనాడు మున్సిపాలిటీని తీసేసి పక్కకు కదుతాండ్లని, ప్రస్తుతం మున్సిపాలిటి కార్యాలయానికి వెళ్లకుండా అన్నీ ఆన్లైన్లోనే చేసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చరిత్ర ఉన్న మున్సిపాలిటీని అక్కడి నుంచి తొలగించడం, సివిల్ ఆస్పత్రిని చెరువులో నిర్మించడం, జడ్జిల క్వాటర్లనుకూలగొట్టడం,ఆర్అండ్?బీ గెస్ట్ హౌస్ను ఎక్కడో నిర్మించడంపై ఆయన అసహానం వ్యక్తం చేశారు. మంథనిలో ఉన్న మా చరిత్రను చెడిపేసి దుద్దిళ్ల కుటుంబ చరిత్రను రాసుకోవడానికి ఇవ్వాల చరిత్ర కల మంథనిని రూపుమాపుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ విషయంలో పట్టణంలో ఉన్న మేధావులకు లెటర్లు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. నూతనంగా రింగ్?రోడ్ నిర్మాణం చేపట్టి దానికి శ్రీపాద రింగ్?రోడ్ అనిపేరు పెట్టిండ్లని, దానితో ఎవరికి అవసరం ఉంటదో ఎవరికి ప్రయోజనం చేకూర్చుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు ఉచితంతో వ్యాపారాలు క్షీణించి పోయి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఈ రింగ్?రోడ్తో ఇంకా ప్రమాదం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మంథని ప్రజలు, సీనియర్ సిటిజన్లు నోరు మెదక పోతే మంథని చరిత్రను మట్టిలోకలుపతారని, ఎంతసేపు తన తండ్రి పేరు పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తండ్రికి ఒక చరిత్ర లేదని, ఒక ఊరును పొందుపర్చలేదు... ట్యాంక్ కట్టలేదు ఆకలి తీర్చడానికి ఇండస్ట్రీ ప్యాక్టరీ కంపెనీ పెట్టలేదు అయినా వాళ్ల తండ్రి పేరు మాకు ఎందుకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నడో అర్థం కావడం లేదన్నారు. తాను మంథనిలో ఉన్న మేధావులు, సీనియర్ సిటిజన్లైన గంగాధర్ సార్?, సీనియర్ న్యాయవాది సువర్ణ చంద్రశేఖర్?, నాటి టౌన్ మున్సిపాలిటి చైర్మన్ మాదాటి ప్రభాకర్రెడ్డి, సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాశ్ అడ్వకేట్
ప్రభాకర్రెడ్డి, గంగాశంకర్?, వార్డు మెంబర్?గా పని చేసిన అట్టెం మల్లయ్య, తాటి బుచ్చయ్య, రిటైర్డ్ అధికారి కుక్కడపు రామయ్య, పత్రికారంగంలో సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ న్యాయవాది అవధానుల రమేష్బాబు, లైన్?గడ్డలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగి బాబాయ్?, వార్డు మెంబర్?గా పని చేసిన పినగాని రాజమల్లుకు స్వయంగా తమ నాయకులు కలిసి లేఖలు అందిస్తారని తెలిపారు.మంథని చరిత్ర గురించి దుద్దిళ్ల శ్రీధర్ను నిలదీయకపోతే మన మూలాలు తీసిపారేస్తూ వందల కోట్లు వృధా చేస్తూ స్థలాలను వృధా చేస్తాడన్నారు. తాజాగా ఆర్అండ్?బీ, ఐబీ కార్యాలయాలు లేకుండా చేసిండన్నారు. ఆనాడు తమ హాయాంలోమంథని అభివృద్ధిలో ఎవరికి ఇబ్బంది పెట్టలేదని, రింగ్?రోడ్డు నిర్మాణంలోఒక్క ఇల్లు పోకుండా నిర్మించామన్నారు. గ్రౌండ్ను తీర్చిదిద్దామని, ఇంటర్నేషనల్ స్థాయిలో చేయాలనే ఆలోచనతో ప్లాట్ ఫాంలు తయారు చేశామన్నారు.బర్రెకుంటను తీసేసి స్టేడియం చేయాలని ఆనాడు ఇదే ఎమ్మెల్యే చూస్తే బర్రెకుంట కాదని అంబేద్కర్ నగర్ కుంట అని దానిని అభివృద్ధి చేసేందుకు బన్నెచెరువుకు లింక్ చేసి నీళ్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. కూచిరాజ్?పల్లి గొల్లగూడెం బోయిన్పేటను అభివృద్ధి చేయాలని చూశామన్నారు. ఇప్పుడు మంథని గ్రామ రూపురేఖలు లేకుండా పట్టణాన్ని ద్వసం చేయాలని చూస్తున్నాడని, 80ఏండ్ల పైబడి ప్రజాజీవితంలో ఉద్యోగ రంగంలో పని చేసి అనుభవం ఉన్న వాళ్లు స్పందించాలన్నారు. మనం నోరు విప్పకపోతే మంథని పేరును దుద్దిళ్ల శ్రీపాద పేరు పెట్టే ప్రమాదం ఉందని, అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మున్సిపల్ నూతన కమిషనర్ గా కె.సంపత్ కుమార్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ నూతన మున్సిపల్ కమిషనర్ గా కే సంపత్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న గోనె అన్వేష్ ను ప్రభుత్వం మంచిర్యాలకు బదిలీ చేసింది ఆయన స్థానంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న కే. సంపత్ కుమార్ ను వేములవాడ మున్సిపల్ కమిషనర్ గా నియమించింది.

## అంత్యక్రియలకు తక్షణ సహాయం అందించిన త్రిష దామోదర్ రాజనర్సింహ



**కరపత్రం ప్రతినిధి అందోలు (జనవరి 21)**
అందోలు నియోజకవర్గం పుల్కల్ మండల్ రాయిపాడ్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ (తండ్రి ) మంగళవారం మృతి చెందిన విషయాన్ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు త్రిష ఉదయ్, దృష్టికి తీసుకెళ్లారు. తక్షణ సహాయంగా అంత్యక్రియల నిమిత్తం 20,000వేల రూపాయల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు రవీందర్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాణిక్యం, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు, జహీద్, పెద్దరెడ్డిపేట్ గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రభు, రాయపాడు గ్రామ అధ్యక్షుడు హైమద్ మాజీ సర్పంచ్ నర్సింలు,శీను, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలస్తే పథకాలు గుర్తుకు వచ్చే

**కరపత్రం ప్రతినిధి మంథని జనవరి 21**
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల వేళ ఇందిరా గాంధీ చిరలపంపిని బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలలకు ఇచ్చే చీరలను మున్సిపల్ ఎన్నికల ముందు ఇవ్వడం వెనుక అంతర్యం ఏమిటోనని పలువురు అనుకుంటున్నారు ఎన్నికలు వస్తే తప్ప పథకాలు గుర్తుకు వస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కి ఓటమి భయం పట్టుకుందని ప్రజల మీద ప్రేమ ఉంటే దసరా పండుగ సందర్భంగా మహిళలలకు బతుకమ్మ అదే ముందుచీరలు పంపిణీ చేయొచ్చని అలా చేస్తే ప్రజలకు కేసీఆర్ గుర్తుకు వస్తాడని కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని మహిళలు అంటున్నారు.




## సికింద్రాబాద్ ను జిల్లా చేయాలని కేటీఆర్ మాట్లాడితే నవ్వొచ్చింది: కవిత

బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తన సోదరుడు కేటీఆర్పై జాగృతి చీఫ్ కవిత సెటైర్ వేశారు. సికింద్రాబాద్ను జిల్లా చేయాలని కేటీఆర్ మాట్లాడితే చూసి నవ్వొచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా బంజారాహిల్స్లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముచ్చర్ల సత్యనారాయణ బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు.
ఇక.. సికింద్రాబాద్ ను జిల్లా చేయాలని కేటీఆర్ ధర్నా చేశారని.. కానీ అధికారంలో ఉన్న పదేళ్లు బీఆరచవతీతీచస్ ప్రభుత్వం సికింద్రాబాద్ను పట్టించుకోలేదని విమర్శించారు. బీఆరచవతీతీచస్ హయాంలో సికింద్రాబాద్ జిల్లా కోసం పోరాడిన వారిని అణిచివేసి జైల్లో వేశారని ఆరోపించారు.

## మెదక్ రామాయంపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన

**- మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు**
**- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జనవరి 21**
మెదక్ జిల్లామెదక్, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నాడుముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. మెదక్,రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
మెదక్,రామాయంపేట మున్సిపాలిటీలు వార్డు అభ్యర్థులుగా పోటీ చేయాల్సిన వారు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవాలని సర్వే ఆధారంగానే టికెట్ కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డలకు ఇన్చార్జిలు నియమించి గెలుపు గుర్రాలకే టికెట్టు కేటాయించడం జరుగుతుందని ఎవరైనా లోపాయికారా ఒప్పందంతో పార్టీకి ద్రోహం చేయాలని చూస్తే వారిని సహించేది లేదని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల నమ్మకంతో మెదక్,రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రామాయంపేట మండలంలో సుతార్ పల్లి సర్పంచ్ మద్దూరి సునీల్, శివాయపల్లి సర్పంచ్ మమత రవిలతో పాటు పలువురు బిఆరచవతీతీచస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్, బ్లాక్,పట్టణ, మండల అధ్యక్షులు, మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరి దృష్టి ఆ వార్డు పైనే...

**- ప్రతిష్టాత్మకంగా మారిన జోగిపేట 20వ వార్డు**

**కరపత్రం ప్రతినిధిసంగారెడ్డి:**
పురపాలక సంఘాల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేటలో రాజకీయం వేడెక్కింది. ఎప్పటినుంచో పోటీ చేయాలని ఆశించిన కొందరు ముందుగానే ఆయా వార్డుల్లో పనులు చేశారు. తీరా రిజర్వేషన్ల ఫలితాలు ప్రకటించిన తర్వాత రిజర్వేషన్లు తారుమారు కావడంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది. ఎలాగైనా పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో పక్కవార్డుల్లో పోటీ చేయటానికి, లేదా కుటుంబ సభ్యులను పోటీ పోటీ చేయించేందుకు పావులు కదుపుతున్నారు. అందోలు- జోగిపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులు ఉన్నాయి. జోగిపేటలో 15 వార్డులుండగా అందోలులో 5 వార్డులు ఉన్నాయి. కానీ జోగిపేటలోని 20వ వార్డుపైనే అందరి దృష్టి పడింది. ఈ స్థానంలో



ప్రముఖ బిల్డర్ పట్లోళ్ల సురోత్తంరెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి రంగం సిద్ధం అయింది. మంత్రి ఆశిస్సుల కోసం ఆయన వేచి చూస్తున్నారు. అదే వార్డుకు చెందిన వ్యక్తి కావడం అందులో రిజర్వేషన్ కలిసి రావడంతో పోటీకి సై అంటున్నాడు..కాదు కాదు రంగం సిద్ధం చేసుకున్నాడు. జోగిపేట ప్రాంతానికి ఆయన రియలచవతీతీచస్టేట్ వ్యాపారిగా అందరికీ సుపరిచితుడు. అంతేకాదు పేద ప్రజలకు, ఆపద వస్తే ఆదుకోవడంలో ఆపద్బాంధవుడు అనడం అతిశయోక్తి కాదు. గత కొంత కాలంగా 20వ వార్డులో చిన్న, చిన్న సమస్యలకు ఆయన సహకరిస్తూ వస్తున్నాడు. అలాగే వినాయకచవితి, దేవీ నవరాత్రులు లాంటి పర్వదినాలకు తనవంతుగా సాయం చేస్తూ ఆకర్షించుకున్నాడు. ప్రత్యేకంగా వార్డులోని స్వామి వివేకానంద యూత్, వాసవియూత్ సంఘాల యువకులు ఇపుడు ఆయన్ని కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు ఒత్తిడి చేస్తున్నారు. అంతేకాకుండా ఆ యువకులు ముందస్తుగా వార్డులో ప్రచారం సైతం మొదలు పెట్టారు. నామినేషన్ వేయడానికి కావల్సిన సర్వం సిద్ధం చేస్తున్నారు.
ఇదిలా ఉండగా కాలనీ వాసులు కూడా ఆయనకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నారు. ఆయన రంగంలోకి దిగటంతో పోటీ చేయాలని కొద్దిరోజులుగా ఎదురు చూస్తున్న వారు పోటీ చేయడం విరమించుకున్నారు. సురోత్తం రెడ్డి రంగంలోకి దిగడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత కలిసి వచ్చే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

- మంత్రి ఇలాకాలో మెరుగైన వైద్యం అందించాలి
- తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్
- కమిషనర్ ఆదేశాల మేరకు.. డిసిహెచచవతీతీచస్ షరీఫ్
- హుటా హుటిన జోగిపేట ఆసుపత్రి తనిఖీ

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ బుధవారం జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసు ప్రవర్తన ఎవరు కూడా చేయకూడదని వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఇది స్వయంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇలాకాలోని ఆసుపత్రి కావున ఇక్కడ విధులు నిర్వహించే డాక్టర్లు సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండి ఇక్కడికి



వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అన్నారు. రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పన్నారు. ఆయన వెంట ఆరచవతీతీచంవో అశోక్, వైద్యులు ,సిబ్బంది ఉన్నారు. కమిషనర్ అజయ్ కుమార్ జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి డిసి హెచచవతీతీచస్ షరీఫ్ రాత్రి 8 గంటల సమయంలో



ఆస్పత్రికి విచ్చేసి అన్ని వార్డులను కలియ తిరుగుతూ రోగులతో నేరుగా మాట్లాడుతూ ఇక్కడ అందుతున్న వైద్య ఆరోగ్య సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు సిబ్బంది ఎవరు కూడా వైద్య పట్ల నిర్లక్ష్యం చేయకూడదని.. చేస్తే చర్యలు తప్పవు అన్నారు. డాక్టర్ల కొరత తక్కువగా ఉంటే సంబంధిత మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా డాక్టర్లను జోగిపేట ఆసుపత్రికి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆసుపత్రిలో పనిచేసే పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, సిబ్బంది ఆస్పత్రికి వచ్చి వారితో మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.